నేటి నుంచి బసంత్‌నగర్‌లో
రాష్ట్ర స్థాయి మెగా వాలీబాల్ టోర్నీ

- ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ
- వివరాలు వెల్లడించిన ఐపీఎస్ అధికారి పరికిపండ్ల నరహరి

పెద్దపల్లి, జూన్ 18(నమస్తే తెలంగాణ): పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్‌లో గురువారం నుంచి రాష్ట్ర స్థాయి మెగా వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఐపీఎస్ అధికారి పరికి పండ్ల నరహరి తెలిపారు. బుధవారం మీడియాతో వివరాలు వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో యువతీ, యువకుల్లో క్రీడలు, సంస్కృతీ సాంప్రదాయాలను పెంపొందించేందుకు ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరికిపండ్ల సత్య నారాయణ స్మారకార్థం వాలీబాల్ పోటీలు, కవులు, కళాకారులకు జానపద కళా పురస్కారాలు ప్రదానం చేస్తున్నట్లు చెప్పారు. పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని ఆలయ ఫౌండేషన్ శంకర విజన్ సెంటర్‌లో ఈ నెల 19 నుంచి జరిగే వాలీబాల్ పోటీలకు రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలోని దాదాపుగా 26 జట్లు, మరో రెండు మహిళా జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇందులో మొదటి విజేత బహుమతిగా రూ.50వేల నగదు, ద్వితీయ బహుమతిగా రూ.25వేలు, తృతీయ బహుమతిగా రూ.10వేలు, కన్సోలేషన్ బహుమతిగా రూ.5వేల నగదును అందజేయనున్నట్లు తెలిపారు. ఆలయ ఫౌండేషన్ 'జాతీయ జానపద కళా పురస్కారాలు-2025' అవార్డుల కోసం 150 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో ఎంపిక చేసిన 15మంది ఫోక్ సింగర్స్, కవులు, కళాకారులకు ఈ నెల 21న రాష్ట్రస్థాయి పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి ఏడాది ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 'సరస్వతీ పుత్ర' బిరుదును రాష్ట్ర స్థాయిలో అత్యంత జానపద, కళా రంగాల్లో ప్రముఖులైన ఒకరికి అందజేయనున్నట్లు చెప్పారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర సినీ, జానపద కవులు, కళాకారులు, నటులు హాజరు కానున్నట్లు వివరించారు.

మానేరు వాగు పై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు, కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఓదెల, జూన్ 18: రూపునారాయణ పేట శివారు మానేరు వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణంతో తన చిరకాల కలనెరవేరుతున్నదని ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. రూ.80కోట్లతో హైలెవల్ వంతెన నిర్మాణానికి కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాన చేశారు. ఈ వంతెన నిర్మాణంతో దాదాపు 40గ్రామాల ప్రజలకు జమ్మికుంట, హన్మకొండ పట్టణాలు దగ్గరవుతాయని తెలిపారు. నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను కోరారు. అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వరకు రూ.7కోట్లతో నూతనంగా రోడ్డు వేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వివరించారు. పెద్దపల్లి ఏఎంసీ చైర్మన్ ఈర్ల స్వరూప, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

స్వశక్తి మహిళా సంఘాలకు గ్రేడింగ్

పెద్దపల్లి, జూన్18: స్వశక్తి మహిళా సంఘాల పని తీరు ఆధారంగా గ్రేడింగ్ ఇవ్వాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సెర్ప్ కార్యకలాపాలపై కలెక్టరేట్‌లో బుధవారం సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. స్వశక్తి మహిళా సంఘాలు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు బ్యాంక్ లింకేజీ రుణాలను డిసెంబర్ నాటికి పంపిణీ చేయాలన్నారు. పక్కా నిబంధనల ప్రకారం గ్రేడింగ్ విధానం అమలు చేయాలన్నారు. గ్రేడింగ్‌ను రాండమ్‌గా క్రాస్ చెక్ చేయాలని, నిబంధనలో ప్రకారం గ్రేడింగ్ అందుతుందో లేదో పరిశీలించాలని సూచించారు. మహిళా సంఘాల సమావేశం, మినిట్స్ కాపీలను పంపాలని ఆదేశించారు. సెర్ప్‌లో సీసీపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే సమావేశం నిర్వహించి పని తీరు సరి చేసుకునేలా చూడాలన్నారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు స్టిచ్చింగ్ పెండింగ్ పనులు ఈనెల 20 నాటికి పూర్తి చేయాలన్నారు. డీఆర్డీవో కాళిందిని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ నిబంధనలు పాటించాలి

ప్రొటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజా ప్రతినిధులకు నిబంధనల ప్రకారం

మహిళా సమాఖ్య సభ్యులకు కు డైట్ కాంట్రాక్ట్ అగ్రిమెంట్ పత్రం అందజేస్తున్న కలెక్టర్

ప్రొటోకాల్ తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లాలో ప్రతి శాఖ పరిధిలో చేసిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు గత ఏడాది కాలంగా ప్రొటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించిన ఆధారాలను (ఫోన్ రికార్డింగ్, స్క్రీన్ షాట్, వాట్సప్ మెసేజ్ స్క్రీన్ షాట్, ఆహ్వాన పత్రిక) ఈనెల 21లోగా కలెక్టరేట్ హెచ్ విభాగానికి అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అమలు చేసే ప్రొటోకాల్ రూపొందించే అంశంలో తప్పనిసరిగా అదనపు కలెక్టర్ సంతకం ఉండాలన్నారు. పెండింగ్ కోర్టు కేసులు, సమాచార హక్కు చట్టం దరఖాస్తుల వివరాలను కూడా అందించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఫైల్స్ పెండింగ్ పెట్టవద్దని ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. కలెక్టరేట్ సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు గంగయ్య, సురేశ్, జడ్పీ సీఈవో నరేందర్, పాల్గొన్నారు.

కలెక్టర్ కోయ శ్రీహర్ష

చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్యకు డైట్ కాంట్రాక్ట్

చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్యకు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్ కేటాయించామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు డైట్ కాంట్రాక్ట్ అగ్రిమెంట్ పత్రం అందించారు. రెండేళ్ల పాటు డైట్ కాంట్రాక్టు ఇచ్చినట్లు తెలిపారు. ఇక్కడ డీసీహెచ్‌వో శ్రీధర్, డీఆర్‌డీవో కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

ప్రీ ప్రైమరీ విద్యను పకడ్బందీగా అమలు చేయాలి

అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రీ ప్రైమరీ విద్యను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సంక్షేమ శాఖ పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

20న అవగాహన సదస్సు

ఈనెల 20న మంథని మండలం భట్టుపల్లిలో పీఎం ధర్తీ ఆబాజన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్‌పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనుల వికాసం, సామాజిక ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న ఈ పథకం కింద భట్టుపల్లిను ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పాలకుర్తి, జూన్18:జీడీనగర్‌లోని జీఎం ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ కాపీలు పంపిణీచేశారు. మండలంలోని 19 జీపీలకు సంబంధించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు 37, నూతన రేషన్‌కార్డులు 149, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు 458 మంది లబ్ధిదారులకు పంపిణీచేశారు. ఇక్కడ మక్కాన్‌సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలీఠాకూర్, తహసీల్దార్ జే సునీత, ఎంపీడీవో రవీంద్రాచారి, కన్నాల ప్యాక్స్ చైర్మన్ బయ్యపుమనోహర్‌రెడ్డి, రామగుండం ఏఎంసీ చైర్మన్ గడ్డంతిరుపతి, కాంగ్రెస్ నాయకులు ముక్కెరశ్రీనివాస్, గంగాదరి రమేష్‌గౌడ్, సూరసమ్మయ్య, పర్శవేణి శ్రీనివాస్, పాతరవీందర్ పాల్గొన్నారు.

ఎంపీడీవోకు విన తిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇందిరమ్మ ఇండ్లలో అర్హులను విస్మరించిన ప్రభుత్వం

ఎలిగేడు,జూన్ 18 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కేటాయింపులో పేదలు, అర్హులను పక్కనపెట్టి రెండో విడుతలో ఇస్తామంటూ మభ్యపెడుతున్నదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఆరు గ్యారంటీలు, 42శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ ఎంపీడీవోకు బుధవారం వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకరాం 42శాతం బీసీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని విన్నవించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే తన సొంత గ్రామంలో మాత్రమే ఆరు గ్యారెంటీలు అమలు చేసుకొని మిగతా గ్రామాల్లో విస్మరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఆర్ కొండయ్య, పెద్ది సమ్మయ్య, నాయకులు సంతోష్, న్యాతరి పోచాలు, శాంతిరెడ్డి, వినోద్, సత్యం, రాజేశం, లక్ష్మణ్, నరేశ్, వంగ రవి, సాయి పవన్, కవ్వంపల్లి , బాపయ్య, మధు, అజయ్, మహేందర్ పాల్గొన్నారు.

అమ్మబడును
స్కూల్ ఫర్నీచర్ అమ్మబడును
1. డబుల్ కాట్స్
2. క్లాస్ ఫర్నీచర్
3. Desks
Contact: VINOD RAO
98855 92211

మొక్క నాటుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

ప్రజలకు అందుబాటులో ఉండాలి: సీపీ

పెద్దపల్లి కమాన్, జూన్ 17 : పోలీసులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌ను సీపీ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. మహిళ రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీం టీమ్స్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఇక్కడ ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్, ఎస్ఐ లక్ష్మణ్‌రావు, పాల్గొన్నారు.

రేపు మండలస్థాయి ఎంపిక పోటీలు

జూలపల్లి, జూన్ 18 : రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికిగాను నాలుగో తరగతిలో ప్రవేశాలకు పొందడానికి జూలపల్లిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం ఎంపిక పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఈవో సరస్వతి వెల్లడించారు. విద్యార్థులు 1 సెప్టెంబర్ 2016 నుంచి 31 ఆగస్ట్ 2027 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. మూడు దశల్లో ఏడు రకాల పరీక్షలు నిర్వహించి అర్హత సాధించిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి రమేశ్, శ్రీనివాస్, మహేందర్‌ను సంప్రదించాలని సూచించారు.

ధర్మారం,జూన్18: క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు గాను మండల స్థాయి ఎంపిక పోటీలు నంది మేడారంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల నంది మేడారంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో పీ ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులు తమ వెంట ఒరిజినల్ ఆధార్ కార్డు, 4వ తరగతి స్టడీ సర్టిఫికేట్ , రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు Online web. tgss. telangana. govi. inలో ఆన్‌లైన్ చేసుకుని ప్రింట్ కాపీతో హాజరు కావాలని ఆయన వివరించారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక పోటీలు

కాల్వశ్రీరాంపూర్, జూన్18: క్రీడా పాఠశాలలో ప్రవేశానికి మండల స్థాయిలో ఎంపిక పోటీలను బుధవారం మండల కేంద్రంలోని హైస్కూల్ లో ఎంఈవో మహేశ్ ప్రారంభించారు. మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఎంపిక పోటీలు ఉంటాయని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్, పీడీ ప్రశాంత్ రెడ్డి, కుమార్, దుర్గాప్రసాద్‌చ మునిమాల తదితరులు ఉన్నారు.

ఆర్జీ-2లో ఇన్-హౌస్ శిక్షణ ప్రారంభం

గోదావరిఖని, జూన్ 18: సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో అధికారులకు బుధవారం ఇన్‌హౌస్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. నర్సుండర్ ఇన్‌స్ట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటీవ్ డెవలప్‌మెంట్ కార్యక్రమం-2వ బ్యాచ్‌గా ఈ నెల 21వరకు జరుగు శిక్షణను ఏరియా జీఎం బీ వెంకటయ్య, కార్పొరేట్ హెచ్ఆర్ జీఎం వెకంటరామిరెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఎక్స్టర్నల్ ఫ్యాకల్టీ ద్వార కమ్యూనికేషన్ స్కిల్స్ లీడర్‌షిప్, టీమ్ వర్కు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, గోల్స్ అచీవ్‌మెంట్ అంశాలపై శిక్షణ చేపడుతారు. ఇక్కడ డీజీఎం నిమ్ఎస్డి, జవీద్ అక్కల్ హుసైనీ, ఎక్స్‌టర్నల్ ఫ్యాకల్టీ జగదీశ్ ఉన్నారు.

కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

గోదావరిఖని, జూన్ 18: ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో మెడికల్ ఇన్ వాలిడేషన్, మృతిచెందిన ఎన్‌సీడబ్ల్యూ ఉద్యోగుల డిపెండెంట్స్‌లో 24మందికి బుధవారం ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ జీఎం కార్యాలయంలో కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు అందజేశారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే అన్‌ఫిట్‌తో వారి కుటుంబ సభ్యుల్లో డిపెండెంట్ కింద పోస్టింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు రంగు శ్రీను, సీఎంవోఏఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, జీఎం ఆఫీస్ ఇన్‌చార్జి రాజు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పీఓ హన్మంతరావు, ఫిరోజ్‌ఖాన్, సీనియర్ అసిస్టెంట్ సంతోశ్, తదితరులు ఉన్నారు.

ప్రాతినిధ్య సంఘంతో స్ట్రక్చర్ సమావేశం

రామగిరి, జూన్ 18ః సింగరేణి ఆర్జీ-3,ఏపీఏ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో జీఎం కార్యాలయంలో బుధవారం ఏరియా స్థాయి స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై ఆర్జీ-3 జీఎం నాగేశ్వరరావుతో ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, సభ్యులు చర్చించారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని జీఎం సానుకూలత వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు. సమావేశంలో స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సాయికృష్ణ, శ్రీనివాస్ రావు, మల్లిక, ఇంజనీర్ శేఖర్‌బాబు, ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, అధికారులు వెంకటరమణ,రాజశేఖర్, చంద్రశేఖర్, సుదర్శనం, రాజేంద్రకుమార్, కాశీ విశ్వేశ్వరరావు, చంద్రశేఖర్, సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.

సింగరేణిలో పెరిగిన రాజకీయ జోక్యం

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 18 :సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి వైవీ రావు ఆరోపించారు. ఆర్జీ-2 ఏరియాలోని పోతన కాలనీలో యాజమాన్యం నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆర్జీ-3 బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గత వారమే ప్రారంభించాల్సిన కమ్యూనిటీ హాల్ రాజకీయ జోక్యంతో ఆగిపోయిందని ఆరోపించారు. పోతన కాలనీలో లైబ్రరీ నిర్మించి ఏడాది గడుస్తున్న ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. యాజమాన్యం స్పందించి వీటిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాంచందర్, ఎమ్మార్సీ రెడ్డి, క్రాంతి, కిరణ్, గంగాధర్, కే శ్రీను, బీ. శ్రీను, మహేందర్ పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 18 : యాజమాన్యం ఇస్తున్న శిక్షణ తరగతుల్లో అధికారులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకొని గుర్తింపు తెచ్చుకోవాలని కార్పొరేట్ హెచ్ఆర్‌డీ జీఎం వెంకటరాంరెడ్డి సూచించారు. ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య అధ్యక్షతన నిమ్ అతిథి గృహంలో సింగరేణి వ్యాప్తంగా వివిధ విభాగాల్లో పని చేస్తున్న అధికారులకు వివిధ అంశాలపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నిమ్ డీజీఎం జావీద్ అక్మల్ హుస్సేనీ, ఫ్యాకల్టీ జగదీశ్ పాల్గొన్నారు.

ఖనిలో ట్రాఫిక్‌పై అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 18: గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద బుధవారం ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్ సీఐలతో కలిసి రోడ్డు భద్రతా నియమాలపై ప్లకార్డుల ప్రదర్శన చేపట్టారు. ఇక్కడ రామగుండం, పెద్దపల్లి, మంచిర్యాల్ ట్రాఫీక్ సీఐలు రాజేశ్వర్‌రావు, అనిల్, సత్యనారాయణ, ఎస్ఐలు ఉన్నారు.

లెనిన్‌నగర్‌లో కమ్యూనిటీ అవగాహన

పట్టణంలోని లెనిన్‌నగర్‌లో బుధవారం రాత్రి గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం జరిగింది. గంజాయి, మత్తు పదార్థాల అలవాటుకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించిన సీఐ దొంగతనాలు, చైన్స్ స్నాచింగ్‌ల అప్రమత్తత, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కాలనీలో కొత్త వ్యక్తుల కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇక్కడ వన్‌టౌన్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

27న చలో హైదరాబాద్

పెద్దపల్లి టౌన్, జూన్18: పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్మికుల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. జీపీ కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 27న చలో హైదరాబాద్, కమిషనరేట్ ముట్టడి చేపట్టనున్నట్లు తెలిపారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలని కోరారు. సమ్మె కర పత్రాలు విడుదల చేశారు. నాయకులు సీపెల్లి రవీందర్, ఎండీ ఖాజా, రాజయ్య, శ్రీనివాస్, ముస్తాఫా, నాగరాజు, మల్లయ్య, నారాయణ, భాస్కర్, నాగేశ్వర్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

ముత్తారం, జూన్ 18: ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఎంఈవో హరిప్రసాద్ తెలిపారు. ప్రోఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా మండలంలోని ఓడేడ్ ప్రాథమిక పాఠశాల పాఠశాల ఆవరణలో బుధవారం మొక్కలు నాటారు. విద్యార్థులకు దుస్తులు, బుక్స్ పంపిణీ చేశారు. సామూహిక విద్యాభ్యాసం చేయించారు. ఇక్కడ హెచ్ఎం స్వరూప, నారాయణరావు, సునీల్ రెడ్డి, మాధవి, లక్ష్మణ్, కమలాకర్ పాల్గొన్నారు.

పార పట్టి...చెరువు పూడిక తొలగించి...

కోల్‌సిటీ, జూన్ 18: మల్కాపూర్ చెరువులో బుధవారం అధికారులు, ఉద్యోగులు, మెప్మా ఆర్పీలు పార చేత బట్టి...చెరువు పూడిక తొలగించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం కార్పొరేషన్ 5వ డివిజన్ మినీ ట్యాంక్ బండ్‌గా గుర్తించిన మల్కాపూర్ శివారులో గల చెరువులో అందరు కలిసికట్టుగా పూడికతీత పనులు చేపట్టారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పర్యవేక్షించారు. వంద రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ మధుకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీకాంత్, వార్డు ఆఫీసర్ ప్రణీత్, సూపర్‌వైజర్ ఉమా మహేశ్, మెప్మా టీఎంసీ మానికతోపాటు అధిక సంఖ్యలో ఆర్‌పీలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

బాలికలకు యూనిఫామ్‌ల పంపిణీ

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 18: అశోక్‌నగర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫామ్‌ల పంపిణీ జరిగింది. స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బాలికలకు యూనిఫామ్ దస్తులను అందజేశారు. ఇక్కడ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, మండల విద్యాధికారి చంద్రయ్య, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎన్టీపీసీలో సమగ్ర ఆరోగ్యశిబిరం

జ్యోతినగర్, జూన్ 18: ఎన్టీపీసీ సాయి సేవాసమితిలో రామగుండం పట్టణ ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం సమగ్ర ఆరోగ్యశిబిరం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జీ అన్నప్రసన్నకుమారి వైద్య శిబిరాన్ని సందర్శించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, నివారణ చర్యలను నేరుగా పరిశీలించి వైద్యసేవలను తెలుసుకున్నారు. ఈ సమగ్ర శిబిరాలను గ్రామ, వార్డులో చేపడుతున్నామని ఆయా ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో వైద్యులు 63మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 48మందికి రక్త నమూనా లు పరీక్షల నిమిత్తం రక్తం సేకరించారు. ఇక్కడ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ రాజమౌళి, డాక్టర్ సాదిక్ పాషా, ఎంపీహెచ్ ఈవో నాగభూషణం, ఐసీటీసీ కౌన్సిలర్ రవి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ల్యాబ్ టెక్నీషియన్లు, సిబ్బంది ఉన్నారు.

సింగరేణికి జాతీయ స్థాయి పురస్కారం

గోదావరిఖని, జూన్ 18: సింగరేణి సంస్థకు అరుదైన గౌరవం లభించింది. సంస్థ అనుసరిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు గాను జాతీయ స్థాయి గుర్తింపు వచ్చింది. 2024 సంవత్సరానికి గాను దేశంలో పార్లమెంట్ చట్టం కింద ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్టాత్మక సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) అందజేసే పురస్కారాలలో సింగరేణి సంస్థ తృతీయ బహుమతికి ఎంపికైనట్లు ఐసీఎంఏఐ అధ్యక్షుడు సీఎంఎ బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నట్లు సింగరేణి యాజమాన్యం వెల్లడించింది. కాగా, సింగరేణి సంస్థ జాతీయ పురస్కారానికి ఎంపిక కావడంపై సంస్థ సీఎండీ బలరామ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమలు అనేకం ఉన్నప్పటికీ ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థ సమర్థతకు మూడో స్థానం లభించడం సంతోషంగా ఉందన్నారు. సంస్థ ఉద్యోగులు, అధికారులు సమిష్టి కృషి ఫలితంగానే పురస్కారం వరించిందన్నారు. ఈ 23న ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని స్వీకరిస్తామని చెప్పారు.

రైతు భరోసా నిధులు జమ

పెద్దపల్లి. జూన్18: జిల్లాలో రైతుల భరోసా పెట్టుబడి సాయం 2025 -26 వానకాలానికి గానూ ఇప్పటి వరకు 1,22,516 మంది రైతులకు ఖాతాలో రూ.85,94,01,801 జమ అయినట్లు డీఏవో దోమ ఆదిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెద్దపల్లిలో దొంగల హల్‌చల్

పెద్దపల్లి రూరల్, జూన్ 18: మండలంలోని గౌరెడ్డిపేట, రాఘవాపూర్‌లోని పలు ఇళ్లల్లో దొంగలు చోరీలకు పాల్పడి హల్‌చల్ సృష్టించారు. సంఘటనా స్థలాన్